స్మార్ట్‌ఫోన్ టెండర్లలో కుంభకోణం!

- అంగన్‌వాడీ కేంద్ర సూపర్‌వైజర్లకు సెల్‌ఫోన్ల కొనుగోలుపై టెండర్
- ఎంపికకు ముందే మొబైల్ కంపెనీ, మాడల్‌ను ప్రకటించిన ప్రభుత్వం
- అనుకూలమైన డీలర్లతో కలిసి భారీదోపిడీకి ప్రభుత్వ పెద్దల యత్నం?
- ప్రభుత్వ ఖజానాకు గండికొట్టేందుకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల పథకం?

హైదరాబాద్, జూన్ 22 (నమస్తే తెలంగాణ): అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు స్మార్ట్‌ఫోన్లు అందించేందుకు ప్రభుత్వం పిలిచిన టెండర్లలో కుంభకోణం ఉన్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వంలోని కొందరు ముఖ్యనేతలు, అధికారులు భారీ స్కెచ్ వేసినట్టు తెలుస్తున్నది. మహిళాశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టెండర్ల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో కొందరు పెద్దలు చక్రం తిప్పినట్టు ఆ శాఖలోనే చర్చ నడుస్తున్నది.

అక్కడ అలా.. ఇక్కడ ఇలా

కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు స్మార్ట్‌ఫోన్లు అందజేయాలని నిర్ణయించింది. టెండర్లు పిలిచి సెల్‌ఫోన్లను సమకూర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. టెండర్ల కోసం మార్గదర్శకాలు జారీ చేసింది. ఇందులో భాగంగా తెలంగాణలో 38,117 సెల్‌ఫోన్‌లు సమకూర్చుకోవాలని మహిళా శిశు సంక్షేమశాఖ నిర్ణయించింది. ఈ నెల 12న నోటిఫికేషన్ జారీ చేసి, 23వ తేదీ వరకు గడువు విధించింది. కానీ ఓ కంపెనీకి చెందిన మాడల్‌ను ఖరారు చేసింది. ప్రీబిడ్ సమావేశం నిర్వహించకుండా, టెండర్ల ప్రక్రియ ముగియకుండా మాడల్‌ను ఖరారు చేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యనేతలు నచ్చిన కంపెనీకి టెండర్లను కట్టబెట్టి, కమీషన్లు తీసుకునేందుకు కుట్రపన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

లూటీ కోసమే పోటీ పెట్టలేదా?

కేంద్రం మార్గదర్శకాల ప్రకారం కంపెనీల నుంచి టెండర్లు స్వీకరించాలి. కంపెనీల మధ్య పోటీ ఏర్పడితే ఉత్తమమైన సాంకేతికత కలిగిన ఫోన్లు తక్కువ ధరకు సమకూర్చుకోవచ్చు. తద్వారా ప్రజాధనం వృథాకాకుండా ఉంటుంది. కానీ, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేవలం ఒక కంపెనీ స్మార్ట్‌ఫోన్ల డీలర్లకు మాత్రమే కాంట్రాక్ట్‌ను కట్టబెట్టడం వెనుక ఆంతర్యమేంటనేది స్త్రీశిశు సంక్షేమశాఖలోనే కొందరు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. టెండర్ నిబంధనలను కూడా ఆ కంపెనీకి అనుగుణంగా మార్చినట్టు తెలుస్తున్నది. టెండర్ల ప్రక్రియను రద్దు చేయాలని అంగన్‌వాడీ యూనియన్ల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

సీఈఐజీలో 200 ఫైళ్లు పెండింగ్

హైదరాబాద్, జూన్ 22 (నమస్తే తెలంగాణ): చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్షన్ జనరల్ (సీఈఐజీ) కార్యాలయంలో 200 ఫైళ్లు పెండింగ్‌లో ఉంచారని ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక సీఈఐజీ, రెండు డిప్యూటీ సీఈఐజీ పోస్టులకు నియామకాలు చేపట్టకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ పోస్టులు ఖాళీగా ఉండటంతో తాము సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. రెండు నెలలుగా అపార్ట్‌మెంట్లు, సోలార్‌ప్లాంట్లు, షాపింగ్‌మాల్స్, పరిశ్రమలకు విద్యుత్తు కనెక్షన్లు జారీకాని పరిస్థితి నెలకొందని వివరించారు. ఇప్పటికైనా సీఈఐజీ, రెండు డిప్యూటీ సీఈఐజీ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

విద్యుత్తు, మైనింగ్ రంగాలపై విదేశాల్లో అధ్యయనం

హైదరాబాద్, జూన్ 22 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు, మైనింగ్ రంగాల్లో టెక్నాలజీ వినియోగంపై రాష్ట్ర ప్రతినిధి బృందం విదేశాల్లో అధ్యయనం చేయనున్నది. ఈ మేరకు సోమవారం నుంచి జూలై 1వరకు యూకే, జర్మనీ దేశాల్లో పర్యటించనున్నది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇంధనశాఖ సెక్రటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్, విద్యుత్తు సంస్థల సీఎండీలు కృష్ణభాస్కర్, హరీశ్, ముషారఫ్ ఫారూఖీ, వరుణ్‌రెడ్డి, రెడ్‌కో వీసీ అండ్ ఎండీ అనిలలు ఈ ప్రతినిధి బృందంలో ఉన్నారు. వీరు సోమవారం పర్యటనకు బయల్దేరి.. వారం రోజులపాటు ఈ రెండు దేశాల్లో అధ్యయనం చేయనున్నారు.

ట్రిపుల్ ఐటీకి 20,258 దరఖాస్తులు

బాసర, జూన్ 22: నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటిగ్రేటెడ్ కోర్సులో ప్రవేశాల ప్రక్రియకు సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ పూర్తి అయిందని ట్రిపుల్ఐటీ వీసీ గోవర్ధన్ తెలిపారు. బాసర, మహబూబ్‌నగర్ సెంటర్లలో మొత్తం 20,258 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు పేర్కొన్నారు. జూలై 7 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు

సర్కారు కాలేజీల్లో స్మార్ట్‌బోర్డులు

- ఒక్కో కాలేజీకి రూ. 20 లక్షల వ్యయం
- మొత్తంగా 40కోట్లు వెచ్చించనున్న అధికారులు

హైదరాబాద్, జూన్ 22 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో డిజిటల్ విద్యాబోధన అందుబాటులోకి రానున్నది. బ్లాక్‌బోర్డుల స్థానంలో ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానళ్లను బోధనకు వినియోగించనున్నారు. సర్కారు కాలేజీలన్నింటికి ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానళ్లను సమకూర్చాలని ఇంటర్ విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. ఒక్కో కాలేజీకి రూ.20లక్షలు వెచ్చించి 6-8 ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానళ్లను సమకూరుస్తారు. రాష్ట్రంలో 420కి పైగా సర్కారు కాలేజీలుండగా, ఇందుకోసం రూ.40 కోట్లను అధికారులు ఖర్చుచేయనున్నారు. ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానళ్లను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్(టీజీటీఎస్) సంస్థతో టెండర్ ప్రక్రియ ద్వారా సేకరించాలని నిర్ణయించారు.

ప్రయోజనాలివి.

- ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బోధనల మేళవింపు అయిన హైబ్రీడ్ పద్ధతిలో పాఠాలు బోధించవచ్చు.
- పాఠ్యాంశ సంబంధ అంశాలను ఇంటర్‌నెట్ నుంచి తీసుకుని బోధించవచ్చు. గ్రాఫిక్‌లు, డిజైన్, యానిమేటెడ్ వీడియోలను సులభంగా ప్రదర్శించవచ్చు.
- బ్లాక్‌బోర్డుకు బదులుగా స్క్రీన్‌పై విభిన్న రంగుల్లో రాయవచ్చు. రాసిన వాటిని చెరిపివేయాల్సిన అవసరం లేకుండా పలు మార్లు ఉపయోగించుకోవచ్చు.
- చాక్‌పీస్‌ల అవసరం ఉండదు. పెన్సిల్/పెన్, బ్రష్‌ల ఆధారంగా స్క్రీన్‌పై రాయవచ్చు. కంప్యూటర్‌లో స్క్రీన్‌లను మార్చుకున్నట్టుగా తెరలను నచ్చిన రంగుల్లోకి మార్చుకోవచ్చు.
- గ్రాఫ్‌లు, మ్యాపులను డౌన్‌లోడ్‌చేసుకుని స్క్రీన్‌పై బోధించవచ్చు. పెన్‌డ్రైవ్‌లు, సీడీల్లో ఉన్న వాటిని, పీపీటీలు, యానిమేషన్ చిత్రాలను ప్రదర్శించవచ్చు.

ఇన్‌చార్జి హెచ్ఎం కీచక పర్వం!

- ములుగు జిల్లా చల్వాయి హైస్కూల్‌లో ఘటన
- పీఎస్‌లో బాధిత ఉపాధ్యాయురాలి ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన పస్రా స్టేషన్ పోలీసులు

ములుగు, జూన్ 22 (నమస్తేతెలంగాణ) : విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి తోటి ఉపాధ్యాయులతో సోదరభావంతో ఉండాల్సిన ఓ ఇన్‌చార్జి హెచ్ఎం కీచకుడిలా మారాడు. తోటి ఉపాధ్యాయురాలిని లైంగికంగా వేధింపులకు గురిచేయగా, పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేసిన ఘటన ములుగు జిల్లా గోవిందరావుపేటలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. చల్వాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న అదే మండలానికి చెందిన ఉపాధ్యాయుడు ఈ నెల 12న పాఠశాలకు వచ్చిన తోటి ఉపాధ్యాయురాలిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. అతని బారి నుంచి తప్పించుకున్న సదరు ఉపాధ్యాయురాలు తీవ్ర మనస్తాపం చెంది తోటి ఉపాధ్యాయులకు విషయాన్ని తెలియజేసింది. విషయం బయటపడితే పాఠశాల పరువు పోతుందని, ఇన్‌చార్జి హెచ్ఎంతో మాట్లాడి సమస్యను సద్దుమణిగేలా చేస్తామని కొందరు ఉపాధ్యాయ సంఘాలనాయకులు బాధిత ఉపాధ్యాయురాలిపై ఒత్తిడి తీసుకువచ్చినట్టు తెలిసింది. తనకు జరిగిన అవమానాన్ని మర్చిపోని ఉపాధ్యాయురాలు చట్టప్రకారం ముందుకు వెళ్లేందుకు సిద్ధపడి ఘటన జరిగిన వారం రోజుల అనంతరం పస్రా పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌చార్జి హెచ్ఎంపై ఫిర్యాదు చేయగా ఎస్సై కమలాకర్ కేసు నమోదుచేశారు. ఈ విషయమై ఎస్సైని వివరణ కోరగా ఈ నెల 19న బాధితురాలు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని, ప్రస్తుతం విచారణ కొనసాగుతున్నదని పేర్కొన్నారు.

విజయ్ దేవరకొండపై కేసు నమోదు

- 'రెట్రో' ప్రీరిలీజ్ వేడుకల్లో విజయ్ వ్యాఖ్యలు

శేరిలింగంపల్లి, జూన్ 22 : సినీ నటుడు విజయ్ దేవరకొండపై రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఏప్రిల్ 26న తమిళ హీరో సూర్య నటించిన 'రెట్రో' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ రాయదుర్గంలోని జేఆర్సీ కన్వెన్షన్‌లో జరిగింది. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. 'కశ్మీర్ మనదే.. కశ్మీర్ ప్రజలు మనవాళ్లే.. 500 ఏండ్ల క్రితం ట్రైబల్స్ యుద్ధం చేసిన రీతిలో పాకిస్తాన్ భారత్‌పై యుద్ధం చేస్తున్నది. భారత్ పాకిస్తాన్‌పై యుద్ధం చేయాల్సిన అవసరం లేదు. తిండి, నీళ్లు లేక అక్కడి ప్రజలే పాకిస్తాన్‌పై యుద్ధం చేస్తారని వ్యాఖ్యానించారు. దీంతో తమను కించపరిచేలా విజయ్ దేవరకొండ వ్యాఖ్యలు ఉన్నాయని జేఏసీ ఆఫ్ ట్రైబల్ కమ్యూనిటీస్ స్టేట్ ప్రెసిడెంట్ నేనావత్ అశోక్ కుమార్‌నాయక్ ఈ నెల 17న రాయదుర్గం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కోర్టు అనుమతితో శనివారం విజయ్ దేవరకొండపై కేసు నమోదు చేశారు.

ఆ కాలేజీలకు అనుమతులొచ్చేనా..?

- 10 ఇంజినీరింగ్ కాలేజీలకు అనుమతులివ్వని ఏఐసీటీఈ
- నేడో, రేపో ఎప్‌సెట్ వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, జూన్ 22 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని 10 ఇంజినీరింగ్ కాలేజీల్లో లోపాలుండటం, నిబంధనల ప్రకారం లేకపోవడంతో అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ) అనుమతులు ఇవ్వలేదు. 2025-26 విద్యా సంవత్సరానికి ఏఐసీటీఈ అప్రూవల్స్ జారీచేస్తున్నది. ఈ సారి రాష్ట్రం నుంచి 170కి పైగా ఇంజినీరింగ్ కాలేజీలు ఏఐసీటీఈకి అనుమతుల కోసం దరఖాస్తు చేశాయి. ఈ కాలేజీలకు అనుమతులిచ్చే ముందు వర్చువల్ ఇన్‌స్పెక్షన్లు నిర్వహించింది. ఈ తనిఖీల్లో పలు లోపాలు వెలుగుచూశాయి. దీంతో 10 ఇంజినీరింగ్ కాలేజీలకు గుర్తింపును ఏఐసీటీఈ పెండింగ్‌లో పెట్టింది. ఈ రెండు మూడు రోజుల్లో ఎప్‌సెట్ వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలకానున్నది. ఈ నెల 30లోపు కాలేజీలకు గుర్తింపునిస్తామని ఏఐసీఈటీ ప్రకటించింది. మరో వారం రోజుల్లో ఆయా కాలేజీలకు గుర్తింపు దక్కుతుందా..? లేదా అన్నది సస్పెన్స్‌గా మారింది.

వైద్య కాలేజీల్లో లోపాలు గుర్తించేందుకు కమిటీలు

హైదరాబాద్, జూన్ 22 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో లోపాలు గుర్తించేందుకు వైద్య ఆరోగ్య శాఖ 10 కమిటీలు నియమించింది. ఇటీవల జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసీ) రాష్ట్రంలో 26 మెడికల్ కాలేజీల్లో మౌలిక సదుపాయాలు లేవని నోటీసులు ఇవ్వడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ కమిటీలు కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, అందుతున్న వైద్య సేవలు సహా పలు అంశాలను పరిశీలించనున్నాయి. అనంతరం నివేదికను రూపొందించి ఎన్ఎంసీకి అందిచనున్నాయి.

లండన్‌కు మూడున్నర గంటలు ఆలస్యం

- ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంతో లేటుగా బయల్దేరిన విమానం

శంషాబాద్ రూరల్, జూన్ 22: శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి లండన్‌లోని హీత్రూ ఎయిర్‌పోర్టుకు వెళ్లాల్సిన విమానం మూడున్నర గంటల ఆలస్యంగా బయల్దేరిన ఘటన శంషాబాద్ ఎయిర్‌పోర్టులో చోటుచేసుకుంది. ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం 8 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి 263మంది ప్రయాణికులతో బీఏ 276 విమానం ఇరాన్ మీదుగా లండన్‌లోని హీత్రూకు వెళ్లాల్సి ఉండగా.. ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ఇరాన్ తన గగనతలాన్ని మూసివేసింది. దీంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి లండన్‌లోని హీత్రూ ఎయిర్‌పోర్టుకు వెళ్లాల్సిన విమానానికి అనుమతి లభించలేదు. ఆ తర్వాత 11.34 గంటలకు అనుమతి రావడంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరి వెళ్లినట్టు అధికారులు తెలిపారు.

ఈ నెల 27న బ్రహ్మాండమైన విడుదల



UNANIMOUS MEGA BLOCK BUSTER



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
10.30,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

రాజధాని డీలక్స్ - బిల్‌సుఖ్‌నగర్ 11.00,6.30,10.00
అర్జున్ -కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
తారాకరామ - కాచిగూడ 2.15,9.00PM
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,9.00
ఏషియన్ సూపర్ - బాలాపూర్ 11.00,2.15,6.00,9.15
ఏషియన్ జ్యోతి -ఆర్.సి.పురం 10.45,2.15,5.45,9.15
కోణార్క్- బిల్‌సుఖ్‌నగర్ 10.45,2.30,6.15,9.45
అలంకార్-లంగర్‌హౌస్ 10.45,2.00,5.45,9.00
ముకుంద్ -మేడ్చల్ 10.45,2.15,5.45,9.15

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 9.00,9.15,10.30,12.20,1.00,3.40,4.00,7.00,7.20,7.45,10.25,10.40
ఆర్.కె - బంజారాహిల్స్ 9.35,1.15,4.20,7.20,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.30,12.30,4.05,4.35,7.35,11.10
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.25,10.45,1.05,4.20,7.20,10.40,11.00
నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 9.20,10.25,12.30,1.00,4.10,6.50,7.25,10.15,11.05
గలేరియా - పంజాగుట్ట 9.30,11.00,1.10,3.30,7.00,7.20,10.40,11.00
పీవిఆర్ - ఎర్రమంజిల్ 9.25,10.35,1.05,4.05,7.20,10.40,11.00
పీవిఆర్ - మూసారంబాగ్ 9.30,11.00,12.50,4.10,7.15,10.35,10.55
ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 10.25,1.20,4.05,7.25,11.05
ఐకాన్ - హైటెక్ సిటీ 9.20,1.00,4.10,7.25,10.40,11.00
ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.35,1.15,3.35,7.15,10.55
PRISM మాల్ - గచ్చిబౌలి 9.40,1.20,3.40,7.25,11.05
లులు మాల్ - కూకట్‌పల్లి 9.20,11.00,12.45,4.05,7.20,11.05 PM
CCPL - మల్కాజ్‌గిరి 9.20,12.50,1.50,4.50,7.30,10.45PM
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 9.20,10.00,12.50,1.55,4.05,7.25,11.10PM
మంత్రామాల్ - అత్తాపూర్ 9.10,10.00,12.20,2.20,4.05,7.30,11.15 PM
సుధ - శాలిబండ 9.15,12.20,4.10,7.00,7.30,11.20 PM
టిఎస్ఆర్ - కొంపల్లి 9.10,10.00,10.30,12.20,4.05,6.50,7.10,7.30,10.35,11.10 PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 9.20,10.20,12.55,4.30,7.10,10.10,10.50 PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 9.35,10.00,12.45,3.40,7.10,7.20,10.40,11.00, తమిళ్: 7.00,10.40
ఎం.పి.మాల్ - కాచిగూడ 9.20,12.55,3.55,7.00,10.40
సత్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ 9.25,1.00,4.15,6.40,7.10,10.20,10.50
అశోక ఎ/సి - వైజంక్షన్ 9.25,10.00,1.05,4.00,7.10,10.20,10.50
ఎఎంఆర్ - మౌలాలి 10.00,11.00,12.10,1.00,2.45,3.50,5.30,6.30,7.30,9.15,10.15,11.10
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 8.45,12.00,12.15,3.30,3.35,6.50,7.00,10.20,10.25
ఎఎంబి - గచ్చిబౌలి 9.15,9.25,9.35,9.45,11.55,12.35,3.25,3.40,3.50,6.40,6.55,7.10,10.15,10.25
మీరజ్ సినిమాస్ - బిలీనుభీనగర్ 11.00,12.30,4.00,7.30,11.00
మీరజ్ సినిమాస్ - బిడిఎల్ 10.40,2.20,4.40,6.00,9.40,10.40
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.40,2.20,4.30,6.00,9.40,10.40
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.30,4.20,7.25,11.00
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.00,1.30,4.20,7.25,11.00
ప్రిమ్‌మాల్ - సనత్‌నగర్ 8.45,9.00,12.30,3.45,6.15,7.15,10.30 PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 8.45,9.00,9.30,12.30,3.45,7.15,10.30 హిందీ: 6.30 PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 9.30,9.55,12.00,1.00,3.30,3.50,4.20,7.00,7.10,7.25,10.30,10.50
సినీ స్క్వేర్ - ఉప్పల్ 9.35,9.55,12.00,12.15,1.00,3.30,3.45,4.15,7.00,7.15,7.25,10.25,10.35,10.45 PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 9.35,9.55,12.00,1.00,1.20,3.30,7.00,7.10,7.25,10.25,10.35 PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 9.00,12.30,4.00,7.30,11.00
ఏషియన్‌రాధిక - కాప్రా 9.20,12.30,1.15,3.45,4.00,7.15,7.30,10.55
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 9.30,9.55,11.45,1.00,3.15,4.00,4.20,6.45,7.25,9.45,10.15,10.50
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 10.40,2.20,6.00,9.40
శివగంగ - బిలీనుభీనగర్ 10.45,11.00,2.15,5.45,6.15,9.15PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 9.25,10.20,12.50,1.35,4.15,4.35,7.40,7.45,11.10,11.15,11.15
షా కాంప్లెక్స్ - చింతల్ 10.45,11.00,2.30,6.00,6.15,9.30 PM
టివోలి - సికింద్రాబాద్ 8.30,12.00,3.30,7.10,10.50 PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 10.30,2.15,4.00,7.00,10.40 PM
సినీమార్డ్ - ఆర్.సి.పురం 9.35,9.55,12.15,12.35,1.00,3.40,4.00,4.15,7.05,7.25,7.30,10.30,10.35,1.50
జెపి ఎ/సి - చందానగర్ 9.30,1.00,4.15,7.25,10.35

వెంకటరమణ పద్మావతి-కాచిగూడ 11.00,6.00,9.45
సాయిరంగ 70-మియాపూర్ 11.00,2.30,6.00,9.30
బిఆర్ హైటెక్ 70 -మూడాపూర్ 10.30,2.15,6.00,9.45
మైత్రి విమల 70 -బాలానగర్11.10,2.55,6.45,10.30
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.00,9.30
భుజంగ 70 -జీడిమెట్ల 11.00,2.15,6.00,9.15
సుష్మ 70 -వనస్థలిపురం 10.45,2.15,5.45,9.30
విజేత 70-బోరబండ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70-సికింద్రాబాద్ 11.00,2.10,6.00,9.10
ఏషియన్ స్పృహ 70 -కాటేదాన్11.00,2.15,6.00,9.05
రాజ్యలక్ష్మి -ఉప్పల్ 10.45,2.15,5.45,9.15
వైజయంతి 70-నాచారం 10.45,2.00,5.45,9.00
ఈశ్వర్ 70 -అత్తాపూర్ 11.00,2.30,6.00,9.45
శివశక్తి 70 -కాప్రా 11.00,2.30,6.00,9.30
తాక్యాలి కాంప్లెక్స్ 70 - ఇసిఐల్ 11.00,2.30,6.00,9.30
సెన్సేషన్ కాంప్లెక్స్ 70- బైరతాబాద్ 11.00,2.30,6.30,9.45
రామకృష్ణ 70 ఎ/సి- అబిడ్స్ 11.00,2.30,6.00,9.15
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 10.45,2.30,6.15,10.00
శ్రీరాములు 70 - మూసాపేట్ 7.15,11.00,2.30,6.30,10.00
గోకుల్ 70 - ఎర్రగడ్డ 11.00,2.30,6.00,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ -కొత్తపేట 11.00,2.30,6.15,10.00
శ్రీరమణ 70- అంబర్‌పేట్ 10.45,2.15,5.45,9.15
విఎల్ఎస్ శ్రీదేవి 70-చిలకలగూడ11.00,2.30,6.00,9.30
జగదాంబ 70-ఘట్‌కేసర్ 11.30,2.45,6.30,9.40
శ్రీలక్ష్మి కళామందిర్-అల్వాల్ 11.15,2.30,6.15,9.30
సంగీత 70 -ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
యాదగిరి 70-సంతోష్‌నగర్ 11.00,2.30
శ్రీప్రేమ 70-తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 -శంషాబాద్ 10.30,2.15,6.00,9.30
కృష్ణ 70-అలియాబాద్ 10.45,2.15,6.15,9.15
రాఘవేంద్ర 70-జీడిమెట్ల 11.00,2.30,6.00,9.30
సంతోష్ 70-ఇబ్రహీంపట్నం 11.00,2.15,6.00,9.15
వెంకటేశ్వర 70 -గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

వరంగల్
పీవిఆర్ ఎస్2 సినిమాస్ - వరంగల్
ఏషియన్ జెమిని - వరంగల్
రాధిక - వరంగల్
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
అశోక - హన్మకొండ
భవాని - ఖాజీపేట్
దేవి - జనగాం
ఏషియన్ మనోహర్ - మహబూబాబాద్
జయశ్రీ - నర్సంపేట్
జయ డీలక్స్ - పరకల్
ఊర్వశి - భూపాలపల్లి
రామకృష్ణ - తొర్రూర్
బాలాజి - ములుగు
హార్క్ కె.ఎం - నెక్కొండ
ఐబికె - చేర్యాల్
మహాలక్ష్మి - స్టేషన్ ఘన్‌పూర్
శాంతి - మరిపెడ

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
తిరుమల - ఖమ్మం
ఉదయభాస్కర్ - భద్రాచలం
పూర్ణ - కొత్తగూడెం
వెంకటేశ్వర - పాల్వంచ
బాలాజి - సత్తుపల్లి
లక్ష్మీ శ్రీనివాస - మధిర
సీతారాము - మునుగూరు
కళాంజలి - ఎల్లందు
లక్ష్మీ శ్రీనివాస - ఆశ్వరావుపేట

కరీంనగర్
ఏషియన్ స్టార్‌లైట్ - కరీంనగర్
ముక్తా శ్రీనివాస - కరీంనగర్
ఎస్ఎస్ఎస్ ప్రతిమ - కరీంనగర్
శివ - కరీంనగర్
శ్రీరామ - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
సాయి కృష్ణ - మెట్‌పల్లి
సంగీత - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
అన్నపూర్ణ - జమ్మికుంట
అన్నపూర్ణ - హుజూరాబాద్
లక్ష్మీ - కోరుట్ల
శ్రీరామ - సుల్తాబాద్
ఎస్ఆర్ సినిమాస్ - మంథని

ఆదిలాబాద్
సరాజ్ కాంప్లెక్స్ - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
ఎస్ఎస్ గోల్డ్ - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
మహానంద - లక్సెట్టిపేట్
వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగ